గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెంబరు.644/2016

తీర్పు:

రాజమండ్రి 2వ అదనపు ఫస్ట్ క్లాజ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఏ2 మరియు ఏ3/ ప్రతివాదులు 2 మరియు 3లను భారత నేర శిక్ష స్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్ 500, అందులోని భాగమైన సెక్షన్ 34 ప్రకారం నమోదు కాబడిన నేరాల నుంచి నిర్ధోషులుగా ప్రకటిస్తూ సి.సి.నెంబరు.231/2006 లో 24-08-2015న వెలువరించిన ఉత్తర్వులను సి.ఆర్.పి.సి.లో సెక్షన్ 378 (4) ప్రకారం పొందు పరచిన నిబంధనలకు అనుగుణంగా అప్పీలుదారు/ఫిర్యాది ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేశాడు.

ఏ2 మరియు ఏ3 /ప్రతివాదులు 2 మరియు 3 పైన ఆరోపణలు ఏమిటంటే.. అప్పీలుదారు/ఫిర్యాది వై.రామవరం మండలం,గ్రామ నివాసి. అతను పత్తి, ఎరువులు మరియు పెస్టీసైడ్స్ (కీటక నాశని) వ్యాపారం నిర్వహిస్తున్నాడు

ఏ2 ఫిర్యాదికి ఆప్తమిత్రుడు.ఫిర్యాది పైన తప్పుడు క్రిమినల్ కేసులో అతన్ని బెయిల్ మీద విడుదల చేయడానికి ఏ2 జామీను దారుగా ఉన్నాడు.తను జామీనుదారున్న విషయం మనసులో పెట్టుకుని ఏ2కి దురాశయంతో అత్యాశ కలిగి ఫిర్యాది వద్ద నుంచి అత్యధికంగా డబ్బులు వసూలు చేయసాగాడు.ఫిర్యాది అతన్ని కాదన లేక అడిగినప్పుడల్లా సొమ్ములు ఇవ్వడం మొదలెట్టాడు. కొన్ని రోజుల తర్వాత ఏ2కు డబ్బులివ్వడానికి అతను నిరాకరించాడు.

2. అందువల్ల ఏ2 అతనంటే ద్వేషం పెంచుకోసాగాడు. అతని పట్ల ప్రతీకార ధోరణితో వ్యవహరిస్తూ అతని గురించి చెడుగా ప్రచారం చేయడం మొదలు పెట్టాడు. దాంతో తృప్తి పడకుండా ఏ1 పాత్రికేయుడైన ఏ3 కు అతని ప్రయోజనాలకు విఘాతం కలిగేలా ప్రచురణ నిమిత్తం నిందాత్మక కధనాలను ఇచ్చాడు. అతను ఏజెన్సీ

వ్యవసాయదారుల పట్ల మోసపూరితంగా మోసాలకు పాల్పడుతూ వాళ్ల నుంచి అక్రమంగా డబ్బులు కొల్ల గొడుతున్నట్టుగా అప్రతిష్టకరమైన రీతిలో కధనాలను రాసి ప్రచురించడమే కాక అతను పలురకాలుగా తనని బెదిరించి రూ.30,000/- వసూలు చేయడమే కాకుండా తను ఫిర్యాదికి సరఫరా చేసిన ఫలసాయం రూ.76,000/- ఫిర్యాది తనకి బాకీ ఉండిపోయాడు. ఆ బాకీ గానే ఉండిపోయింది. వాస్తవంగా చెప్పాలంటే ఏ2 ఫిర్యాదికి ఎప్పుడు ఎలాంటి సొమ్ములు ఇవ్వడం జగలేదు మరియు ఏ2 సరఫర చేసినట్టుగా చెప్పబడుతున్న ఫలసాయానికి ఫిర్యాది ఎలాంటి బాకీ లేడు.ఈ నేపధ్యంలో 08-05-2005న వార్తా పత్రికలో ఫిర్యాది పేరు ప్రతిష్టలకి హాని కలగాలన్న ఉద్దేశంతో మరియు వై.రామవరం గ్రామంలోని అతని ఉత్పత్తుల పరువుకు భంగం కలిగించేలా ఏ3 కధనం ప్రచురించాడు. అందువల్లనే ఫిర్యాదు.

3. ఫిర్యాది ఇంకా అతని తరపు సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన తర్వాత భారత నేర శిక్షాస్మృతి (ఐ.పి.సి.)లోని సెక్షన్ 500, అందులోని భాగమైన సెక్షన్ 34 ప్రకారం నిందితుల పైన కేసును స్వీకరించడం జరిగింది.

4. ఏ1 పైన కేసును ఉపసంహరించుకోవడంతో 06-06-2015న కోర్టు దీనికి

అనుమతిస్తూ కేసును కొట్టివేసింది.

5. ఏ2 మరియు ఏ3లకు హాజరు పరిచినపుడు ప్రాసిక్యూషన్ ఆరోపణల సారాంశాన్ని వాళ్ల ముందుంచి సెక్షన్ 251 సి.ఆర్.పి.సి. ప్రకారం విచారణ చేసినపుడు వాళ్లు తమపై మోపబడిన ఆరోపణలను తిరస్కరిస్తూ తాము ఎటువంటి నేరానికి పాల్పడలేదని అభ్యర్ధిస్తూ విచారణ చేయాల్సిందిగా కోరారు.

6. ప్రాసిక్యూషన్ తరపున పి.డబ్ల్యూస్ 1 మరియు 2 సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసి సంబంధిత దస్త్రాలను ఎగ్జిబిట్స్ పి.1 మరియు పి.2గా గుర్తుపెట్టడం జరిగింది.ప్రతివాదం దిశగా మౌఖిక సాక్ష్యం గాని పత్రాలతో కూడిన (డాక్యుమెంటరీ) సాక్ష్యం గాని చూపలేదు.

7. మౌఖిక మరియు పత్రాలతో కూడిన సాక్ష్యాలను మదింపు చేసిన తర్వాత, ట్రయల్ కోర్టు భారత నేర శిక్షాస్మృతి (ఐ.పి.సి.)లోని సెక్షన్ 500 అందులోని భాగమైన సెక్షన్ 34 ప్రకారం ఆరోపిత నేరాలను నిందితులు చేయలేదని అందువల్ల వాళ్లని నిర్దోషులుగా ప్రకటిస్తూ సదరు నేరారోపణల నుంచి వాళ్లను విముక్తి గావిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.దాన్ని సవాలు చేస్తూ ఫిర్యాది ప్రస్తుత అప్పీలు దాఖలు చేశాడు.

8. పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది, 4వ ప్రతివాది తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ప్రతివాదులు 2 మరియు 3/ఏ2 మరియు ఏ3ల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపించారు.

9. ఈ కేసులో పరిశీలించాల్సిన ప్రధానమైన అంశం ఏమిటంటే. ట్రయల్ జడ్జి

ఏ2 మరియు ఏ3లను నిర్దోషులుగా ప్రకటించి విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువరించాడు. అప్రతిష్టకర కథనం ప్రచురించిన ఆంధ్ర జ్యోతి సంపాదకుడైన ఏ1కు విరుద్ధంగా 06-06-2015న సి.సి.నంబరు.231/2006ను ఉపసంహరించుకోవడంతో కొట్టివేశారు. ఏకైక కారణంతో వివేకవంతుడైన ట్రయల్ జడ్జి అభిప్రాయం ప్రకారం సదరు అ ప్రతిష్టకరమైన కథనాల ప్రచురణకు సాక్ష్యాధారాలు ఉన్నాయని నిరూపితం అయితే తప్ప కేవలం అప్పీలుదారు/ ఫిర్యాది ప్రయోజనాలకు విఘాతం కలిగేలా నిందితుడు కథనాలు ప్రచురించిన మాత్రాన ఏ2 మరియు ఏ3లను దొషులుగా పరిగణించడానికి లేదు. అందువల్ల ట్రయల్ కోర్టు ఏ2 మరియు ఏ3లను నిర్దోషులుగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పు చట్టబద్ధమైనదనే ఈ కోర్టు అభిప్రాయం పడుతోంది.అంతే కాదు. ప్రతివాదులు 2 మరియు 3/ఏ2 మరియు ఏ3లను విడుదల చేస్తూ నమోదు చేసిన ఉత్తర్వులు చట్టానికి అనుగుణంగా ఉందని, అందులో జోక్యం చేసుకోవడానికి ఏమి లేదు.

10. ఆ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టి వేస్తున్నాము. ఈ క్రిమినల్ అప్పీలులో వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కొట్టివేబడినట్లుగా తీర్పు చేయడమైనది.

........................................

.

రాజా ఎలాంగో, న్యాయమూర్తి

తేదీ: 22 జూలై, 2016